# చాణక్యుని చాకచక్యము

"శ్రీ సత్యం"

అదొక పర్ణకుటీరము. దుబ్బు కర్రలతో కట్టిన తలుపు గుండా లోనికి చూశాను. లోపల మినుకు మినుకు మంటూ దీపం వెలుగుతోంది. తలుపు వేసిఉందని ఊహించి, ఊతంగా తోశానో లేదో వెంటనే నాకు సాష్టాంగ దండప్రమాణమంత క్రియ జరిగింది లోన బోర్లా పడ్డాను, కాని కాయానికి గాయాలేమీ తగలలేదు. దీపము వద్ద దర్భాసనము పై కూర్చుని ఆలోచిస్తూన్న వ్యక్తి, శబ్దమువిని ద్వారము వైపు దృష్టిసారించాడు. అతడు అక్షి సంజ్ఞామాత్రముగా నన్నాహ్వానించి, మరల ధ్యాన నిమగ్నుడయ్యాడు. అతనికి సమీపంలో ఉన్న పులి తోలుమీద కూర్చుని నలు ప్రక్కలా చూడ్డం మొదలెట్టాను. అకుటీరమంతా పరిశుభ్రంగా గోమయంతో అలకబడి ఉంది

నేను ప్రవేశించిన ద్వారంగుండా వెన్నెల తొంగి చూస్తోంది, భూర్జర పత్రాలమీద, అతనితెల్లని చిరు గెడ్డంమీద 'జ్యోత్స్న' చిందులు తొక్కుతూంటే అత్యంత సౌందర్యం ఉట్టిపడుతోంది ఆతడైదడుగుల మనిషి. దేహము గౌరవవర్ణము బక్క పలచగా బలంగా ఉన్నాడు, విశాలమైన నుదురు, తలవెనుక సంస్కార రహితమైన ముడి. అతని వదనానికి గంభీరత్వాన్ని తెచ్చి పెట్టాయి ఎంతసేపు చూసినా అతనిలో చలనం అగుపించలేదు. "నూతనాగంతకుని గౌరవించుట తెలియని అనాగరికుడా?" అని మనస్సులో మధన పడుతున్నా. అతడట్లు ఆలోచించి అభినయ పూర్వకముగా తలపంకించి ఎడమ చేయి చూపుడు వేలిని గాలిలో కాస్సేపు పల్టీలు కొట్టించి, భూర్జర పత్రాలపై ఏదో సంస్కృతలిపిలో రాయడం మొదలెట్టాడు అక్షరాలు కూడబలుక్కుని, అర లేక గంటకి, అతడు చాణక్యుడని, ఎవరో మిత్రునికి రాస్తున్నాడని అర్థంచేసుకో గలిగాను ఉత్తరంపూర్తిచేసి మడత పెడుతూ, తలపై కెత్తినావైపు చూస్తూ, చిరునవ్వు నవ్వాడు. నేను నమస్కారంచేశాను.

"ఏమిటి విశేషాలు? ఏందుకొచ్చావు?" అని ప్రశ్నించాడు చాణక్యుడు,

అది వెయ్యవలసిన ప్రశ్నే! అవును. నేనెందుకు వచ్చాను. ఎక్కడి కొచ్చాను? ఏమో! ఏమీ అర్థమవలేదు, 'సరే' అని మనస్సులో అనుకుని,

"రాజ్యపాలనా భారాన్ని తంత్రజ్ఞుడు బాగుగా వహించ గలడా? న్యాయ మార్గస్థుడే నిపుణతతో వహించ గలడా?" అని నోటికొచ్చిన ప్రశ్నఅడిగాను.

అడగ వలసిన ప్రశ్నే! ప్రస్తుతము భారత వర్షపు రాజ్య భారము పైరెండు తరగతుల వ్యక్తుల భుజస్కంధముల మీద ఉన్నట్లుంది" అన్నారు

'మరే" అంటూ ఆతురతతో ఆయన నిర్ణయానికి ఎదురు చూస్తూన్నాను.

రాజు, న్యాయమార్గావలంబియై రాజ్యాన్ని పరిపాలించే యెడల దేశంలో శాంతి, ప్రజలకు తృప్తి. ఏర్పడుతాయి. కాని పరరాజ్యాన్ని దృష్టిలోనుంచుకున్న తంత్రములు, ఎత్తు పైయెత్తులు . అవశ్యకములు కాక తప్పవు!"

ఇంతకీ చాణక్యుడు ఉత్తమ స్థానాన్ని, కుతంత్ర రహితమై స్వచ్ఛమైన నిష్పక్ష పట్యరాజ్యపాలనకే అంద జేశాడన్నమాట! వెంటనే నాకు మౌర్యచంద్రగుప్తుడు పరిపాలించే రోజులు జ్ఞప్తికి వచ్చాయి. అచార్య చాణక్య లిట్టెపసికట్టెశారు పెద్దగా శబ్దము చేస్తూనవ్వి నాభుజంపైతట్టుతూ—

"నన్ననుమానిస్తున్నట్లున్నావ్, నిజమే! పైకి నేను చంద్రగుప్తుని గుప్పిట పట్టి నిరంకుశంగా పరిపాలించినట్లు కనిపించినా, వాస్తవికంగా బుది బలం అంతా ఉపయోగించి రాజ్యతంత్రం నడిపించింది, దేశంకోసం ప్రజల క్షేమంకోసం, అమాయకుడగు చంద్రగుప్తుని రాజ్య సుస్థిరత్వం కోసం," అంటూ దీర్ఘనిశ్వాసంవదిలారు. 'ఇంతకీ ....అని నేనేదో అనబోతోంటె —

"అవును. రాజ్య రథాన్ని అతి చాక చక్యంగా ప్రజల క్షేమంకోసం, అతి భద్రతలు పెంపొందుట కొఱకు, న్యాయ మార్గాన్నే కాక అంటే (ధర్మసూత్రానికి, తుచ, తప్పకుండా) తంత్రపు బాటలోకూడా నడిపించ గలిగినవ్యక్తులు పరిపాలిస్తే గాని, దేశం అభ్యుదయాన్నందలేదు. సరే వెళ్ళు" అని లేచారు,

"శెలవు" అంటూ నేనూ లేచాను.

"శెలవేమిటి నీమోహం, లే! తొమ్మిదయింది కాలేజీకి పోదాం' అంటూ మా 'చిన్ని' నన్ను తట్టిలేపి వాస్తవిక జగత్తులోకి లాగాడు,